# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 15 డిసెంబరు, 2025 | పేజీలు : 06


## రెండవ విడత పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిపి




## 15న 3వ విడుద ఎన్నికల ప్రచారం ముగింపు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజాపక్షం/భూపాలపల్లి:గ్రామ పంచాయతీ మూడవ విడుత ఎన్నికలు ఈ నెల 17న జరుగనున్న నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలు 15 సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మూడవ విడత లో భాగంగా కాటారం, మలహర్ రావు, మహాదేవపూర్, మహాముత్తారం మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి ఆయా మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటి ప్రచారాలు నిర్వహించొద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ సైలెన్స్ కాలంలో బయట నుండి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఉండకూడదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంగం మార్గదర్శకాలు పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

### పోలింగ్ కేంద్రాలలో...

# కలెక్టర్లు పర్యవేక్షణ

**.పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలన**




ప్రజాపక్షం/ వరంగల్: జిల్లాలో జరుగుతున్న రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి జరుగుతున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడతలో నల్లబెల్లి, దుగ్గొండి, సంగెం, గీసుగొండ మండలాల్లోని గుర్తించిన 74 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నాలుగు మండలాలకు సూక్ష్మ పరిశీలకులను (మైక్రో అబ్జర్వర్లు) నియమించి, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

ప్రజాపక్షం/వేలేరు : రెండో విడత ఎన్నికలు జరుగుతున్న వేలేరు మండల కేంద్రంలోని జడ్పీ, ప్రాథమిక పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం పరిశీలించారు. జడ్పీ పాఠశాల ప్రాంగణంలో బిఎల్‌ఓ కౌంటర్ వద్ద ఉన్న ఓటర్లతో మాట్లాడారు. ఓటరు స్లిప్పుల పంపిణీ గురించి బిఎల్‌ఓ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జడ్పీ, ప్రాథమిక పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ సరళిని గురించి రిటర్నింగ్, పోలింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది ఓటర్లు ఓట్లు వేశారని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

పోలిం గ్ కేంద్రాలలోనికి క్యూ లైన్ లేకుండా చూసుకోవాలని, పో లింగ్ కేంద్రం బయటనే క్యూలైన్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఓటర్లు ఎక్కువగా ఉన్నందున కౌంటింగ్ కు ఐదు వేసుకొని ఓట్ల లెక్కింపును చేపట్టాలని రిటర్నిం గ్ అధికారికి సూచించారు. మెటీరియల్ ను జాగ్రత్తపర్చుకోవాలని అధికారులకు తెలియజేశారు. ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న, తహసీల్దార్ కోమి, మండల ప్రత్యేకాధికారి రవీందర్ సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.





## పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజాపక్షం/ములుగు:జిల్లాలో జరుగుతున్న రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ జరుగుతున్న విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టిఎస్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపూర్ మండలంలో 116, ములుగు మండలంలో 92, మల్లంపల్లి మండలంలో 53, పోలింగ్ కేంద్రాలను క్రిటికల్, సెన్సిటివ్ కేంద్రాలుగా గుర్తించి, వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూడు మండలాలలకు సూక్ష్మ పరిశీలకులను నియమించి, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఈడిఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సర్పంచ్ ఎన్నిక ఒక్క ఓటు.. ఉత్కంఠ పోరు!

### ఆశాలపల్లిలో ఏకగ్రీవానికి బ్రేక్.. ఉత్కంఠ రేపిన ఫలితం

**ప్రజాపక్షం /సంగెం :** సాధారణంగా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలకు భిన్నంగా, వరంగల్ జిల్లా సంగెం మండలం ఆశాలపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నిక రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కసారిగా చర్చనీయాంశమైంది. ఎస్సీ రిజర్వేషన్ కేటాయించిన ఈ గ్రామంలో.. నామినేషన్ల ఘట్టం ముగిసే వరకు ఏకగ్రీవమే ఖాయమని భావించినప్పటికీ, అనూహ్యంగా మరో యువతి నామినేషన్ దాఖలు చేయడంతో పోటీ అనివార్యమైంది. పోలింగ్ రోజు నుంచే గ్రామంలో ఉత్కంఠ మొదలవగా, ఓట్ల లెక్కింపు రసభాసగా మారి, తుది ఫలితం కోసం గ్రామ ప్రజలందరూ టెన్షన్‌తో ఎదురుచూసే పరిస్థితి కల్పించింది.

**ఏకగ్రీవం అనుకుంటే.. పోటీలోకి!**

ఆశాలపల్లి గ్రామ సర్పంచ్ స్థానం ఎస్సీలకు రిజర్వ్ అయింది. మొదట్లో సరైన ఎస్సీ అభ్యర్థులు లేకపోవడంతో, గ్రామ పెద్దలు ఏకగ్రీవం దిశగా ప్రయత్నాలు సాగించారు. అయితే, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ, కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి కొంగర మల్లమ్మతో పాటు మరొక యువతి సైతం బరిలోకి దిగారు. దీంతో ఎన్నిక అనివార్యమై, గ్రామంలో పోటాపోటీ వాతావరణం నెలకొంది.



**ఒక్క ఓటు తేడా.. ఫలితం రసాభాస!**

పోలింగ్ రోజున మొత్తం 1647 ఓట్లు పోలయ్యాయి. సాధారణ ఎన్నికలను తలపించేలా పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఇక, లెక్కింపు ప్రారంభం కాగానే.. టెన్షన్ రెట్టింపు అయ్యింది. ప్రతీ రౌండ్ లోనూ ఇరువురు అభ్యర్థుల మధ్య స్వల్ప తేడాలు నమోదవుతూ వచ్చాయి. చివరి రౌండ్‌లో లెక్కించే సమయంలో అధికారులు, ఏజెంట్ల మధ్య వాగ్వాదాలు, లెక్కల్లో తేడాలు అంటూ ఉత్కంఠ పరాకాష్టకు చేరుకుంది. లెక్కలు పూర్తై.. ఫలితం వెల్లడించే సమయానికి గ్రామమంతా నిశ్శబ్దం ఆవరించింది.అధికారులు అధికారికంగా ప్రకటించిన ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొంగర మల్లమ్మ కేవలం ఒక్క ఓటు ఆధిక్యంతో విజయం సాధించారు.ఏకగ్రీవం అనుకున్న చోట... కేవలం ఒక్క ఓటు తేడాతో విజయం నమోదు కావడం, లెక్కింపు సమయంలో జరిగిన రసాభాస.. ఈ ఆశాలపల్లి ఎన్నికను రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చింది. ఈ విజయం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది.

## ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేస్తా

### బిజేపీసర్పంచ్ అభ్యర్థి సాగర్ల రమాదేవి రవి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఆదరించి సర్పంచ్‌గా గెలిపించడి గ్రామాన్ని అబివృద్ధి పథంలో నడిపిస్తానని బిజేపీ సర్పంచ్ అభ్యర్థి సాగర్ల రమాదేవి రవిందర్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీకి వచ్చే కేంద్ర,రాష్ట్ర నిధులతో గ్రామాన్ని అబివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామపంచాయితీలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ఈజీఎస్ నిధులతో వివిధ పనులు జరుగుతున్నాయని దీంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గ్రామ ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్నానని దరించి గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని గెలిచిన వెంటనే గ్రామంలోని ప్రధాన సమస్యల పరిశ్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్, నాయకులు ఆన్కారి రాజెందర్,కన్నెబోయిన ఐలయ్య యాదవ్,కొక్కు శ్రీనివాస్,శావణ్,కార్యర్తలు పాల్గొన్నారు.

## పలిమెల మండలంలో కాంగ్రెస్ హవా

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జయశంకర్ జిల్లా పలిమెల మండలంలో రెండవ విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది మండలంలోని 8 గ్రామ పంచాయితీలలో ఒకటి ఏకగ్రీవం,మరొకటి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి గెలుపొందగా 6 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు.మండల కేంద్రం సర్పంచ్ అభ్యర్థి జవ్వాజి పుష్పలత ఏకగ్రీవంగా గెలుపొందగా మండలంలోని నీలంపెల్లి, పీర్ల రుకున, మోదేడు మేకల స్వరూప, దమ్మూరు రైనేని రాజబాబు, లెంకల గడ్డ కోయల్‌కార్ మంజుల, పంకెన పాగె బైకుంఠం,ముకునూరు, గడ్డం అనూష,సర్వాయిపేట లంగరి రాజు గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు.ఈ సందర్భంగా విజేతలకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుభాకంక్షలు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/పరకాల:** పరకాల మండలం నాగారం, వెల్లంపల్లి లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం పరిశీలించారు. వార్డుల వారీగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి పోలింగ్ ప్రక్రియను ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాగారంలో ఎంతమంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని ఇన్‌స్పెక్టర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఓట్ల కౌంటింగ్ ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కౌంటింగ్ టేంటింగ్ లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ ను భద్రపరచడంలో రిటర్నింగ్ అధికారులు తగిన




జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, పోలింగ్ వివరాలను ఎంపీడీవో విమల కలెక్టర్ కు వివరించారు. పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఏసిపి సతీష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రెండో విడత ఎన్నికలు

### ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యశారధ

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రెండో విడత పంచాయితిరాజ్ సర్పంచు ఎన్నికలు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసినాయి. ఆదివారం నల్లబెల్లి మండలంలో 29 గ్రా మ పంచాయితిల్లో ఎన్నికలు నిర్వహించగా 31 వేల 664 ఓట్లకు గాను 28 వేల 201 ఓట్లు పోలై కావడంతో 89. 06 శాతం ఓట్లు నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. మండలంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రీయను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారధ పర్యవేక్షించారు. గ్రామాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసులు మొహరించినారు .

**ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు**

రెండో విడత సాధారణ గ్రామ పంచాయితి ఎన్నికలలో భాగంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు .

## కిట్స్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల సంబరాలు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** వరంగల్ కిట్స్‌లో మాణిక్య సంవత్సర ప్రారంభోత్సవ వేడుకల్లో 1981.85 పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు ఆదివారం సీనియర్ ప్రొఫెసర్స్‌ను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందచేసి ఘనంగా సన్మానించినట్లు మాజీ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ లక్ష్మీకాంతరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రొఫెసర్, డిపార్టుమెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంజీవరెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్, ఈఐఈ విభాగం మహారాష్ట్ర పుసాద్, రిటైర్డ్ ప్రొఫెసర్, సివిల్ ఇంజినీరింగ్, మాజీ ప్రిన్సిపాల్, ప్రత్యేక అతిథి 1985 తరగతి, ప్రొఫెసర్ కథరశాల రవి, ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డిలతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రభాకర్ మాటాల్డుతూ.. పూర్వ విద్యార్థుల మధ్య బలమైన, శాశ్వతమైన బంధాన్ని హైలెట్ చేస్తూ వారు స్నేహ పూర్వకంగా, భవిష్యత్ తరాల వృద్ధికి, ప్రయోజనానికి గణనీయంగా దోహదపడే బలమైన ప్రపంచ నెట్‌వర్క్‌ను ఏర్పస్తారన్నారు. కిట్స్ వరంగల్ వారసత్వాన్ని నిలబెట్టడానికి విద్యార్థులు, పూర్వ విద్యార్థులను ప్రేరేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి కిట్స్యా జాతీయ కార్యనిర్వాహక మండలి అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, డీఎంఆర్ఎల్ మాజీ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, సీనియర్ ఇంజినీర్లు అమెరికా నుంచి శ్రీనివాస్, మదన్‌మోహన్‌రెడ్డి, సీనియర్ సైంటిస్ట్ డీఆర్‌డీఓ సంపత్‌రావు, పాండురంగారెడ్డి, చిరంజీవిలు, సతీష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కోమల్‌రెడ్డి, డీన్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వేణుమాధవ్, అడ్మినీస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ రమేశ్‌రెడ్డి, ప్రొఫెసర ఇన్‌ఛార్జి డాక్టర్ శ్రీకాంత్, ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆంజనేయులు, వివిధ విభాగాల హెడ్స్, పీఆర్‌ఓ డాక్టర్ ప్రభాకరచారి, అధ్యాపకులు సిబ్బంది హాజరయ్యారు.




## రెండవ విడత పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిపి

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి పలు గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ జనగామ జిల్లా లోని, శామీర్ పేట, బచ్చన్నపేట, నర్మెట్ట, మచ్చు పహాడ్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నుల లపై పోలీసు కమిషనర్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు. సీపీ వెంట డిసిపి కుమార్, రాజమహేంద్ర నాయక్, ఏసీపీ చైతన్య, ఏసీపీ నర్సయ్య, రమణ బాబుతో పాటు స్థానిక ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని తాను అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలోని కోలుకొండ, అప్పిరెడ్డిపల్లి, రామచంద్రాపురం, చిన్నమడూర్, పెద్దమడూర్,నీర్మాల, పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థు గెలుపు కోసం దయాకర్‌రావు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మీ వెనుక తానున్నానని, మీకు కావాల్సిన నిధులు తానే ఇప్పిస్తానన్నారు. దొంగ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, మంచి సేవాభావం ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు దయాకర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ముత్తారం గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి దుబ్బాక సావిత్రమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని ముత్తారం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తనను సర్పంచ్‌గా గెలిపిస్తే వారి సమస్యల పరిష్కారం కోసం, గ్రామాభివృద్ధి కోసం తనను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో కలువల శోభారెడ్డి, గ్రామస్థులు అంజయ్య, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి : రవి

**ప్రజా పక్షం/ మరిపెడ :** గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి లకావత్ రవి అన్నారు. మండలంలోని గుండెపుడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్న రవి టిఆర్ఎస్ వార్డ్ మెంబర్లు నాయకులతో కలిసి గ్రామంలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దాదాపు 5 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామస్తుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ అందరికి చేదోడు వాదోడుగా పనిచేస్తూ ముందుకు సాగుతానని అన్నారు. తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తన గెలుపు కోసం కృషి చేయాలని గ్రామస్తులను శ్రేయోభిలాషులను కోరారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అందరూ తనను ఆశీర్వదించాలని గ్రామ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బోడపట్ల సుధాకర్, మాజీ వార్డ్ మెంబర్ పులుసు చిరంజీవి, గాయం జగదీశ్వర్ రెడ్డి,బోడపట్ల రవి, లింగన్న, బోడ పట్ల అశోక్, నరేష్, పెద్దపులి లచ్చు, తదితరులు పాల్గొన్నారు

# వరద బాధిత కుటుంబాలకు అండగా నాయిని

## సుమారు 2000 కుటుంబాలకు రేషన్ సరుకుల పంపిణీ



ప్రజాపక్షం/హనుమకొండ : అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో తీవ్రంగా దెబ్బతిన్న వరద బాధిత కుటుంబాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రేషన్ సరుకులు పంపిణీ చేశారు. వరదల వల్ల ఇళ్లు, జీవనోపాధి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2000 కుటుంబాలకు అవసరమైన రేషన్ సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 11వ డివిజన్‌లో జరిగిన పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వరదల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లిన సుమారు 500 కుటుంబాలకు రేషన్ సరుకులు స్వయంగా అందజేశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకొని, ప్రభుత్వం మరియు తమ వంతు సహాయం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. వరదల నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు సహాయ చర్యలు చేపట్టినప్పటికీ, అది సరిపోదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా నెస్లే కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపి, వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తమ వంతు సహాయం అందించాలని కోరారు. ఈ చొరవకు స్పందించిన నెస్లే సంస్థ సహకారంతో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, అదనపు సహాయం అందించాలనే ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని స్పష్టం చేశారు.అలాగే రానున్న రోజుల్లో భారీ వర్షాల కారణంగా మళ్లీ నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి వంటి చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడి శ్రీ విష్ణు రెడ్డి, నెస్లే సంస్థ ప్రతినిధులు బోస్కో,ఇన్నారెడ్డి , స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు సంగీత్, నాయకులు కమల్, సమద్, యూనీస్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ప్రశాంత్ కుమార్




ప్రజాపక్షం/ములుగు:గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ములుగు మండలంలోని ఇంచర్ల, బరిగెలానిపల్లి, జవహర్‌నగర్, వెంకటాపూర్ మండలంలోని లింగాపూర్, ఎల్లారెడ్డిపల్లి, నల్లగుంట, పాలంపేట, రామంజపూర్, నారాయణగిరి, నర్సాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో సాగుతున్న పోలింగ్ సరళిని సమీక్షించి, పోలింగ్ స్థానాల్లో ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాల ని సూచించారు. ఎటువంటి వివాదాలు, అంతరాయాలు లే కుం డా ఎన్నికల ప్రక్రియసజావుగాకొనసాగుతున్నట్లుఆయనపేర్కొన్నారు.

# బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## డోర్నకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్



ప్రజాపక్షం/ మరిపెడ: స్థానిక సంస్థల ప్రచార సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల అవుతున్న ఆరు గ్యారంటీల పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆ పార్టీ పేరుతో గెలిచిన ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఆదివారం మరిపెడ మండలంలోని నీలు కుర్తి రేక్య తండా బాబోజిగూడెం చిల్లం చర్ల రాంపురం తాళ్లవుకల్ తానంచర్ల అబ్బాయి పాలెం లచ్చ తండా, ఎడ్జెర్ల తదితర గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ రామదుగు అచ్యుతరావు నాయకులు గుగులోతు వెంకన్న, గుగులోతు రాంబాబు, పాల్గొన్నారు.

# సంగెం మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

ప్రజాపక్షం /సంగెం: మండలంలోని మొత్తం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ముగిసింది. కట్టుదిట్టమైన పోలీస్ భద్రతా ఏర్పాట్ల మధ్య ఓటర్లు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.మండలంలోని ఆశాలపల్లి, కొత్తగూడెం, గొల్లపల్లి, సోమల తండా, కృష్ణానగర్, ఎలుగూర్ స్టేషన్ సహా అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి నిఘా ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారులు పటిష్ట మైన చర్యలు తీసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సాయుధ బలగాలతో అదుపులో ఉంచారు.ముఖ్యంగా హోరాహోరీగా పోటీ జరిగిన కొత్తగూడెం మరియు గొల్లపల్లి వంటి కీలక గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పోలీసుల సమన్వయంతో, ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో, మండలంలోని అన్ని గ్రామాల ఎన్నికలు సజావుగా ముగిసినందుకు అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాపక్షం/కొల్చారం:గ్రామంలో మార్పు తేవడం కోసమే పంచాయతీ ఎన్నికలలో బరిలో నిలిచానని ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి గోషికే సులోచన యోహాన్ అన్నారు. ఆదివారం సంగాయిపేట తాండలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్ల ను అభ్యర్థించారు. యువకులు ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సంగాయిపేట తాండ వాసులు సర్పంచ్ అభ్యర్థి గోషికే సులోచన యోహాన్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ సులోచన భర్త యోహాన్ మాట్లాడుతూ సంగాయిపేట గ్రామం మరియు తాండ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోతున్న తనను గెలిపిస్తే అభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర మంత్రి సహకారంతో రైతుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత

## కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్ అభ్యర్థి హసీనా బానో



ప్రజాపక్షం/మహాదేవపూర్: ఆదరించి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రైతుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యతనిస్తూ గ్రామ సమస్యలపై తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి హసీనాబానో అక్బర్ ఖాన్ స్పష్టం చేసారు.ఆదివారం నాయకులతో కలిసి గ్రామంలో ప్రచారం చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని అన్నారు.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఉంచుతానని రైతుల హక్కులకు తొలి ప్రాధాన్యతనిస్తానని అన్నారు.సర్పంచ్ గా గెలిచిన వెంటనే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులకు న్యాయం జరిగేలా కాలువ పనుల నిర్మాణం జరగకుండా కృషి చేస్తానని అన్నారు.జన్మించిన ఊరు రుణం తీర్చుకోవడానికి అవకాశం కల్పించాలని అభ్యర్థించారు.గతంలో గ్రామ ప్రజలు ఆదరించి ఎన్నో పదవులు ఇచ్చారని,రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,జిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు ముందుకు వస్తున్నానని గ్రామ ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. గతంలో కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరి కార్యక్రమా ల్లో పాల్గొన్నానని ఆదరించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

# నిజాంపేట్‌లో పూర్తయిన ఎన్నికలు

## గెలుపొందిన సర్పంచులు వీరే

ప్రజాపక్షం/నిజాంపేట్:రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నిజాంపేట మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగాయి. మెదక్ అర్డిఓ రమాదేవి, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. స్థానిక ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించి పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టారు. నిజాంపేట మండల వ్యాప్తంగా నూతన సర్పంచులుగా రాంపూర్ ప్రవీణ్ బీజేపీ, కాసింపూర్ రాంచందర్ నాయక్ కాంగ్రెస్, రజక్ పల్లి వోజ్జ కనకరాజు బీఆర్ఎస్, జడ్చెరువు తండా బాబు.

# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు: ఎస్పి

ప్రజాపక్షం /సంగారెడ్డి :రెండవ విడత స్థానిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియా ప్రశాంతంగా ముగిసిందిదని పోలింగ్ శాతం 86.96 నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. ఆయా గ్రామాలలో కౌటింగ్ ప్రక్రియా సరళంగా కొనసాగుతుందని కౌటింగ్ ప్రక్రియా పూర్తయ్యే వరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ర్యాలీలకు అనుమతి లేదని, ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్పీ తెలిపారు.

# స్థానిక గెలుపు గుర్రాలపై అభ్యర్థుల స్వారీ

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలంలో మూడో విడతలో జరిగే స్థానిక ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల హోరాహోరీ ప్రచారాలు ఊపందుకున్నాయి. సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు స్థానాలకు తీవ్ర పోటీ నెలకొనగా సర్పంచ్ ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటు పడతామంటూ ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య గట్టిపోటీ తీవ్ర ఉత్కంఠకు దారి తీస్తుండగా ఈ నెల 17న జరిగే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తిరునగరి గోదావరి

ప్రజాపక్షం/కొల్చారం :కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే సునీతా లక్ష్మ రెడ్డి సహకారంతో కిష్టాపూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తిరునగరి గోదావరి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ ప్రజాసేవకె పాటుపడతానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామం నుండి జాతీయ రహదారి వరకు వెళ్లే రోడ్డు పనులను తొందరగా చేపట్టేలా కృషి చేస్తానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పోటీలో ఉన్న వార్డు మెంబర్ అభ్యర్థులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ, బిఆర్ఎస్ పార్టీ తరపున అవకాశం ఇచ్చినందున కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. వార్డుల అభ్యర్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మరెడ్డి గూడెంలో చరిత్రను తిరగ రాసిన జైపాల్ నాయక్

ప్రజాపక్షం /సంగారెడ్డి :ఆదివారం ఎన్నికల్లో బొమ్మరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్‌గా జైపాల్‌నాయక్, 420 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. 8వ వార్డు లను క్లీన్ స్వీప్ చేసి విజయఢంక మోగించారు. ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతూ ఇంతటి భారీ మెజారిటీ తో గెలిపించిన గ్రామ ప్రజలకు పాదాభివందనలు తెలుపుతూ ఈ గెలుపు గ్రామ ప్రజలకు అంకితం చేస్తూ సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ,ధన్యవాదములు తెలియజేశారు.

# శీలం ఐజాక్ మరణం వాకర్స్ ఇంటర్నేషనల్‌కు తీరని లోటు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వాకర్ శీలం ఐజాక్ మరణం వాకర్స్ ఇంటర్నేషనల్ కు తీరని లోటు అని పలువురు వాకర్స్ అన్నారు. సైకిల్ వాకర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా 303 ఆధ్వర్యంలో జంగ గోపాల్ రెడ్డి అధ్యక్షతన పబ్లిక్ గార్డెన్స్ హన్మకొండలో వాకర్ ఐజాక్ మరణించిన సందర్భంగా సంతాప సమావేశాన్ని నిర్వహించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఐజాక్ వాకర్స్ ఇంటర్నేషనల్ కు 10 సంవత్సరాలు నిర్విరామంగా కృషి చేశారని, సెక్రటరీ జనరల్ గా వారు అందించిన సేవలు మరువలేనివంటూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. జిల్లా 303 గవర్నర్ భారతి మాట్లాడుతూ ఐజాక్ మరణం వాకర్ ప్రపంచానికే తీరని లోటని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ వాకర్ నర్సింహా రావు, కస్తూరి రాజు, గవర్నర్ ఎలక్ట్26, సీనియర్ జర్నలిస్ట్ వాకర్ మదన్ మోహన్, అసోసియేషన్ కార్యదర్శి పి అనంత్, సత్యనారాయణ, రాజు, రవి,శేఖర్ గౌడ్, డాక్టర్ సాంబమూర్తి,నరహరి, భాస్కర్, యోగా సభ్యులు, వాకర్స్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడుల కార్యక్రమం



ప్రజాపక్షం/మంగపేట:మండలంలో బోరు నర్సాపురం గ్రామంలో శ్రీసీతరామ దేవాలయం కల్యాణ మండపంలో స్వామియే శరణం అయ్యప్ప స్వామి మాలను ధరించి శబరిమలై వెళ్ళుటకు దీక్షలు చేపట్టిన అయ్యప్ప మాలదారుల స్వాములు అత్యంత వైభవంగా ఆదివారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. 41 రోజుల పాటు నియమ నిష్టలతో కఠిన దీక్షలు చేసి తమ కుటీరంలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించిన అయ్యప్పలు ఆదివారం ఉదయం స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ వైభవముగా ఇరుముడి కార్యక్రమాన్ని కొనసాగించారు. గురు స్వాములు కున్నం వెంకటరెడ్డి బండపెల్లి రవి శివకేశవులు తదితరుల ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు ఇరుముడులు కట్టారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అయ్యప్ప స్వాముల కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులతో ఆలయం ప్రాంగణ అధ్యాత్మిక శోభతో కోలాహలంగా మారింది.

# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం

## జిల్లా ఎస్పి సిరిశెట్టి సంకీర్త్



ప్రజాపక్షం/భూపాలపల్లి:పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా, మూడు విడతల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అమల్లో కొనసాగుతుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల మొదటి, రెండో విడతల ఫలితాలు ప్రకటించినప్పటికీ గెలుపొందిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని అన్నారు. మూడు విడతల పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎలాంటి విజయోత్సవ కార్యక్రమాలకు అనుమతి లేదని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని, నిబంధనలను అతిక్రమించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. ఉల్లంఘనలు జరిగినట్లయితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడతా



ప్రజాపక్షం/ఆత్మకూరు:పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో పెంచికలపేట గ్రామాన్ని అన్ని రకాల మార్పులు తీసుకురావడానికి తన గుర్తు ఉంగరం పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, వార్డు సభ్యులు కూడా భారీ మెజారిటితోగెలిపించాలని మందపల్లి జయమణి రవీందర్ అభ్యర్థించారు. ఆదివారం గ్రామంలో వాడవాడనా ప్రచారం చేస్తూ విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమక్షంలో సంక్షేమ పథకాలను అర్హులకు ఎంపిక చేయ డం, పెండింగ్ పనులపై దృష్టి సారించి పూర్తి చేయడం, అ భివృద్ధి కమిటీ గ్రామాల్లోని మేధావులతో ఏర్పాటుచేసి వారి సలహా మేరకు నడుచుకోవడం, గ్రామాల్లోని అంతర్గత సిసి రోడ్లు, గ్రంధాలయం ఏర్పాటుకు, పారిశుద్ధ్యం, త్రాగునీరు సమస్యను తీర్చడానికి, ప్రజల నుండి ప్రతి 15 రోజులకు ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి ఆలోచన చేసి పరిష్కరించడం, ముఖ్యంగా పెంచికల్పేట గ్రామంలోని కట్టు కాలువ వందల ఎకరాలకు నీరు పారడం జరుగుతుందన్నారు. కట్టు కాలువ ను పూర్తిగా సిసి చేయడం వలన ఐదు కిలోమీటర్లు నీరు ప్రవహించి పాయ చెరువులోకి నీరు నిండడం జరుగుతుందని, కట్టు కాలువ ఆయకట్టు, పాయచెరువు ఆయకట్టు క్రింద నీరు కుల్లా, పెంచికల్పేట, ఆత్మకూరు, బంధంపల్లె, కామారం తదితర గ్రామాలలోని రైతులకు నీటి వసతి కలుగుతుందన్నారు. ఎమ్మెల్యే రేవూరి సహాయంతో సీసీ పూర్తి చేయడానికి హామీ ఇస్తున్నానని, రెండవ దశ ఇందిర ఇండ్లు నిరుపేదలైన ఇండ్లు లేని ప్రతి ఒక్క కుటుంబానికి వచ్చే విధంగా నిస్వార్థంగా ఎంపిక చేస్తానని తెలిపారు. 24 సంవత్సరాలు పెంచికలపేట గ్రామంలో కారోబారుగా పని చేస్తూ గ్రామంలోని ప్రతి ఒక్కరికి అన్ని విధాలా సేవలు చేయడం జరిగిందని, తన శేష జీవితాన్ని ప్రజాసేవలో కలపడానికి పెంచికలపేట గ్రామంలో సర్పంచిగా నిలబడ్డానని, ప్రజలందరూ నన్ను ఆదరించి మీ అమూల్యమైన ఓటు తన ఉంగరం గుర్తుపై వేసి తనతో పాటు వార్డ్ మెంబర్లను అధిక మెజార్టీతో గెలిపించాలని పెంచికల్పేట గ్రామస్తులను అభ్యర్థిస్తున్నానన్నారు.

# మూడు విడతల పంచాయతీ ఎన్నికలలో ద్వంద్వ ఓటింగ్

## రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తం కావాల్సిన కీలక అంశం

ప్రజాపక్షం/నెక్కొండ:రాష్ట్రంలో మూడు విడతలుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలా కొనసాగుతున్న వేళ, అదే సమయంలో ఓటింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేసే ప్రయత్నాలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది. ఒకే వ్యక్తి రెండు రోట్ల ఓటు వేయడానికి అవకాశం ఏర్పడిందన్న ఆరోపణలు పలుచోట్ల వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు విడతలుగా నిర్వహించడంతో, మొదటి విడతలో ఓటు వేసిన కొందరు వ్యక్తులు రెండో, మూడవ విడతల్లో మరో గ్రామంలో మరల ఓటు వేయడానికి అవకాశం దొరికినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కొత్తగా వివాహం చేసుకొని వచ్చిన కోడళ్ల విషయంలో ఈ సమస్య ఎక్కువ కనిపిస్తోంది. వివాహం అనంతరం భర్త గ్రామంలో నూతన ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేయించుకున్న మహిళలు, అప్పటికే వారి పుట్టిన గ్రామంలో ఉన్న ఓటును తొలగించకుండా ఉంచడం వలన రెండు గ్రామాల్లో ఓట్లు హక్కు కొనసాగుతుంది. విడతల మధ్య సరిపడా సమయం ఉండడంతో కొందరు అక్రమ మార్గాల్లో ఓటు వేసిన ముద్రను చెడగొట్ట మరల ఓటు వేయడానికి సిద్దంగా ఉన్నారని స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది కేవలం వ్యక్తిగత అక్రమం మాత్రమే కాకుండా, ఎన్నికల స్వచ్ఛతపై, ప్రజాస్వామ్య విశ్వసనీయతపై తీవ్ర ప్రభావం చూపే అంశం అని పలువురు బుద్ధి జీవులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ లబ్ది కోసం ఇలాంటి ద్వంద్వ ఓటింగ్‌ను ప్రోత్సహించే ప్రయత్నాలు జరిగితే, అది ప్రజల ఓటు విలువను హరించడమే అవుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో స్థానిక వార్డు సభ్యులు, సర్పంచ్ అభ్యర్థులు అప్రమత్తతతో పాటు, ఎన్నికల అధికారులు స్వయంగా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒకటి రెండు ఓట్లతో ఓడిపోయిన వ్యక్తులు ఇలా రెండు చోట్ల ఓట్లు వేసిన వారి ఆధారాలతో చూపెడితే ఆ ఎన్నిక ప్రకటన ప్రకటించకుండా నిలిపి వేయాలని పలు వర్గాలు రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాపక్షం/దామెర: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. ఆదివారం దామెర, ముస్త్యాలపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. మరోసారి కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయి గోస పడొద్దన్నారు. బీఆర్ఎస్ తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోసం, బీఆర్ఎస్ పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గండు రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, మాజీ ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి, మండల నాయకులు



దామెరుప్పుల శంకర్, ఆలేటి లింగమూర్తి, ముదిగొండ కృష్ణమూర్తి, గోగుల సత్యనారాయణరెడ్డి, గోవింద్ అశోక్, కునాటి సునీల్‌రెడ్డి, జన్ను విద్యాసాగర్, మెంతుల రాజు, సర్పంచ్ అభ్యర్థులు గరిగె కల్పన కృష్ణమూర్తి, గండు దివాకర్, జన్ను సాంబయ్య, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండో విడత పోలింగ్

## వరంగల్ పోలింగ్ జిల్లాలో 88. 11శాతం




ప్రజాపక్షం/వరంగల్: రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. వరంగల్ జిల్లాలోని దుగ్గొండి, గీసుగొండ, నల్లబెల్లి, సంగెం మండలాలలో రెండవ విడత పోలింగ్ ప్రశాంతగా ముగింది. నాలుగు మండలాలలో 1,36,191 మంది ఓటర్లు ఉండగా 1,02,001లమంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దుగ్గొండి మండలంలో 36,514 మంది ఓటర్లు ఉండగా 32,818 మంది ఓటర్లు, గీసుకొండ మండలంలో 27,475 మంది ఓటర్ల గాను 23,584 మంది, నల్లబెల్లి మండలంలో 31, 664 ఓటర్లకు గాను 27,344 మంది, సంగెం మండలంలో 40,536 మంది ఓటర్లకు గాను 36,550మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 89.88 శాతం, గీసుకొండ మండలంలో 85.83శాతం, నల్లబెల్లి మండలంలో 86.36శాతం, సంగెం మండలంలో 89.44శాతం నమోదయింది మొత్తం వరంగల్ జిల్లా రెండో విడత పోలింగ్లో 88. 11శాతం నమోదయింది.

# షైన్ స్కాలర్షిప్ టెస్టుకు అనూహ్య స్పందన



ప్రజాపక్షం/హనుమకొండటౌన్: హనుమకొండ బాలసముద్రంలోని షైన్ జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన షైన్ స్కాలర్షిప్ టెస్ట్ (ఎస్‌సాట్)కు విశేష స్పందన లభించింది అని కళాశాలల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా మూగుల కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ స్కాలర్షిప్ టెస్ట్ లో దాదాపు 1500 కు పైగా విద్యార్థులు పాల్గొన్నట్టు తెలిపారు. దీనికి సహకరించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, షైన్ కళాశాలల ప్రారంభము నుండే ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఐ.ఐ.టి, నీట్ వంటి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు అందిస్తూ రాష్ట్రంలోనే అగ్రగామి విద్యాసంస్థగా పేరొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్లు మూగుల రమ, ఎ. కవిత, మూగుల రమేష్ యాదవ్, ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, పి. శ్రీనివాస్,ప్రశాంత్ మార్కెటింగ్ ఇంచార్జెస్ రాజేందర్, బుచ్చిరెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/గోవిందరావుపేట:ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలలో భారీ మెజారిటీతో ఏటూర్ నాగారం సర్పంచ్ గా ఎన్నికైనా శ్రీమతి శ్రీ కాకులమర్రి శ్రీలత కు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్ని తానై నడిపించిన గౌరవ ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబు ని సన్మానించడం జరిగింది లక్ష్మ ణ్ బాబు మాట్లాడుతూ రాబోయే రోజులలో జరగబోయే అన్ని ఎలక్షన్లలో ఇలాగే బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని భరోసా ఇచ్చారు ఈ విజయం ఏటూరునాగారం ప్రజలదని బిఆర్ఎస్ పార్టీకి ప్రజల అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని కార్యకర్తలకు జిల్లా అధ్యక్షునిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహనాయక్ మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా సీనియర్‌నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు అంబటి వినయ్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మ ణ్ గౌడ్ సీనియర్ నాయకులు బొల్లం ప్రసాద్ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పూర్ణచందర్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో పేదల ఇండ్లల్లో వెలుగు

-జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట:** సంక్షేమ పథకాలతో పేదల ఇండ్లల్లో వెలుగులు నింపిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లపల్లి, రత్నాపూర్ గ్రామాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని ఆమె అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉంటే అభివృద్ధి పనులు మరింత వేగంగా చేసుకునే వీలుంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, సన్నబియ్యం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో పేదల ఇండ్లల్లో వెలుగులు నింపిందని అన్నారు. గుండ్లపల్లిలో ఎల్మంటి కవితవినోద్‌కుమార్, రత్నాపూర్‌లో కందెగారి ఆంజనేయులును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, గంగాధర్, దత్తుగౌడ్, అల్లం న ర్సింలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** గ్రామాలను అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఉసిరికపల్లి, భీమ్లతండా, పిల్లుట్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కరికి కూడా ఇల్లు కట్టించిన పాపాన పోలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. గ్రామాలకు నిధులు రావాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మీనచంద్రశేఖర్‌గౌడ్, దుర్గ్యనాయక్, బుర్ర మురళీగౌడ్ ప్యానల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి, రాఘవరెడ్డి, సిలువేరి లక్ష్మయ్య, రవి నాయక్, బొమ్మిరాల శంకర్, పెద్దపులి శంకర్, పిల్లి మధు, పెద్దపులి సతీష్, ఉసిరికపల్లి సత్యాగౌడ్, వీరేశం, భిక్షపతి తదితరులు ఉన్నారు.

# కొత్త సర్పంచును సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండల పరిధిలోని చేవెళ్ల గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన మచ్చేందర్ ను బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బేతయ్య, గొల్ల విట్టల్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఆదివారం అల్లాదుర్గం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ మచ్చేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తూ సర్పంచ్ గా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# రెండవ దశ ఎన్నికల్లో 88.80 శాతం పోలింగ్ నమోదు

మొత్తం 172656 ఓట్లలో పోలైన ఓట్లు 153313



**ప్రజాపక్షం/మెదక్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండవ దశ ఎన్నికల్లో 88.80 శాతం పోలింగ్ నమోదు అయింది. చేగుంట, మనోరాబాద్, మెదక్, నార్సింగి, నిజాంపేట్, రామాయంపేట, శంకరంపేట (ఆర్), తూప్రాన్ రూరల్ మండలాల్లో ఆదివారం రెండో విడత పోలింగ్ నిర్వహించారు. రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. 08 మండలాల్లో కలిపి మొత్తం 1,72,656 ఓట్లు ఉండగా, 1,53,313 ఓట్లు పోల్ అయ్యాయి.1034 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ ముగిసే సమయానికి 88.80 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలాల వారిగా ఓటర్లు, పోలింగ్ శాతం వివరాలు.. చేగుంట మండలంలో మొత్తం ఓటర్లు 32,197మంది ఉండగా,28,287 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.86 శాతం పోలింగ్



నమోదు అయింది. మనోరాబాద్ మండలంలో మొత్తం ఓటర్లు 21,016 మంది ఉండగా, 18,988 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 90.35 శాతం పోలింగ్ నమోదు అయింది. మెదక్ మండలంలో మొత్తం ఓటర్లు 21,056 మంది ఉండగా, 19,295 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 91.64 శాతం పోలింగ్ నమోదు అయింది. నార్సింగి మండలంలో మొత్తం ఓటర్లు 13,401మంది ఉండగా, 11,928 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 89.01 శాతం పోలింగ్ నమోదు అయింది. శంకరంపేట (ఆర్) మండలంలో మొత్తం ఓటర్లు 29,888 మంది ఉండగా, 26,803 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 89.68 పోలింగ్ శాతం నమోదు అయింది.తూప్రాన్ మండలంలో మొత్తం ఓటర్లు 14,982 మంది ఉండగా, 13,181మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.98 శాతం పోలింగ్ నమోదు అయింది. నిజాంపేట్ మండలంలో మొత్తం ఓటర్లు 20,323 మంది ఉండగా, 17,330మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.27 శాతం పోలింగ్ నమోదు అయింది.

# నాయకుడిలా... కాదు సేవకుడిలా పని చేస్తాం

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి
ప్రవల్లిక మల్లేష్ గౌడ్



**ప్రజాపక్షం/కొల్చారం:** కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనతో కిష్టాపూర్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని బ్యాటు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాగుల గారి ప్రవల్లిక మల్లేష్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కిష్టాపూర్ గ్రామంలో వార్డు సభ్యులతో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బ్యాటు గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ప్రజలకు నిరంతరం అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజాపాలనలో మురికి కాలువల నిర్మాణానికి సిసి రోడ్ల ఏర్పాటు చేస్తానన్నారు. బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# సిద్దిపేట నియోజక వర్గంలో బిఆర్ఎస్ హవా

విజేతలను అభినందించిన
మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా రెండవ విడత పంచాయతీ ఎన్నికలో సిద్దిపేట నియోజక వర్గంలో బిఆర్ఎస్ హవా కన్పించింది. ఇప్పటివరకు ప్రకటించిన స్థానాల్లో మెజార్టీ స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. సిద్దిపేట అర్బన్ మండలంలోని 12 గ్రామాలకు 1స్థానం ఏకగ్రీవం కాగా మిగత స్థానాలను ఎన్నికలు నిర్వహించారు. నాంచార్‌పల్లి గ్రామంలో పురమాండ్ల నర్సింహారెడ్డి 219 మేజార్టీతో విజయం సాధించారు. ఎల్లుపల్లి గ్రామంలో పూల బాలకృష్ణరెడ్డి 512 ఓట్లు, బక్రిచెప్యాలలో సర్పంచ్‌గా జక్కుల శ్రీలత 668 ఓట్ల మేజార్టీ, కిష్టసాగర్‌కు సర్పంచ్‌గా మౌనిక నరేందర్ 13 ఓట్ల మేజార్టీ, బుర్గుపల్లి సర్పంచ్‌గా నడిమెల పద్మ బాలయ్య 450 ఓట్ల మెజార్టీ, మందపల్లిలో సర్పంచ్‌గా పన్యాల అర్చన శ్రీనివాస్‌రెడ్డి 220 ఓట్లతో విజయం సాధించారు. వెల్కటూర్ సర్పంచ్‌గా బొల్లు లక్ష్మి విజయం సాధించారు. మిట్టపల్లి సర్పంచ్‌గా చింతల శ్రీనివాస్(తిరుపతి), ఎన్సాన్‌పల్లి సర్పంచ్‌గా నాగుల స్రవంతి ప్రశాంత్ గౌడ్ విజయం సాధించారు. పొన్నాల, తడ్కపల్లి ఫలితాలు తెలియాల్సి వుంది

**సిద్దిపేట రూరల్ మండలంలో**

సిద్దిపేట రూరల్ మండలం బందవర్గపలిలలో నాగరాజు, మాచాపూర్ సర్పంచ్‌గా గుమ్మడి బాలరాజు, సీతారాంపల్లి సర్పంచ్‌గా రత్నాకర్, రాంపూర్‌లో మమత రాజు, వెంకటాపూర్ దేవుందర్ విజయం సాధించారు. పెద్దలింగారెడ్డిపల్లి సర్పంచ్‌గా బట్టు భాస్కర్, చిన్నగుండవెల్లి సర్పంచ్‌గా మేరుపుల వీరేందర్ విజయం సాధించారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో ఇట్టికాయల శ్రీనివాస్, రంగాయపల్లి నిర్మల రవీందర్‌రెడ్డి, మెట్‌పల్లి ధర్మాజీపేట తిరుపతి, శంకరాయకుంట సర్పంచ్‌గా మహేశ్, మల్లారం సర్పంచ్‌గా లెక్కల హరీష్, ఎల్లయిపల్లి సర్పంచ్‌గా సిద్దుల రాజు, కమ్మర్లపల్లి సర్పంచ్‌గా రేగుల శ్యామల, ఓబులాపూర్ సర్పంచ్‌గా రేఖపర్శరాములు, వితలాపూర్ సర్పంచ్‌గా నాగమణి ఎల్లం, ఎల్లమ్మజాలు సర్పంచ్‌గా రేఖ సంతోష్, కస్తూరిపల్లి సర్పంచ్‌గా తాళ్లపల్లి స్వామి, మైలారం సర్పంచ్‌గా సరితహరీష్‌లు విజేతలుగా నిలిచారు. సిద్దిపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలపర్చిన విజయం సాధించటంపై మాజీ మంత్రి హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు. వారిని పూలమాలతో సన్మానించారు. గ్రామాభివృద్ధిలో భాగస్వాలు కావాలని ఆకాంక్షించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భార్యాభర్తల ఘనవిజయం




**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు వీరబోయిన శ్రీశైలం ముదిరాజ్ రెండవ కుమారుడు వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ 6వ వార్డు, రెండవ కోడలు వీరబోయిన మమత ముదిరాజ్ 7వ వార్డులో పోటీ చేసి ఘన విజయం సాధించారు. 6వ వార్డులో ముగ్గురు పోటీ చేయగా ప్రవీణ్ కుమార్ స్టూల్ గుర్తుకు 112 ఓట్లు ప్రత్యర్థి గౌను గుర్తుకు సమానంగా 112 ఓట్లు వచ్చాయి. గ్యాస్ స్టవ్ గుర్తుకు 75 ఓట్లు వచ్చాయి.స్టూల్ గుర్తుకు,గౌను గుర్తుకు సమాన ఓట్లు రావడంతో అధికారులు చిట్టీలు వేగా ప్రవీణ్ కుమార్ పేరు వచ్చింది. అధికారికంగా ప్రవీణ్ కుమార్ స్టూలు గుర్తు గెలిచినట్లు ప్రకటించారు. 7వ వార్డులో నలుగురు పోటీ చేయగా వీరబోయిన మమత ప్రత్యర్థులపై 129 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా వీరబోయిన మమతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు మాట్లాడుతూ కీర్తిశేషులు వీరబోయిన భూమయ్య ముదిరాజ్ కుటుంబ సభ్యుల సహకారంతోనే రెండు వార్డుల్లో విజయం సాధించామని అన్నారు. అలాగే ప్రచార సమయంలో వారి కుటుంబ సభ్యులు 17 మంది అన్నదమ్ములు, స్నేహితులు నరేందర్ రెడ్డి, బషీర్, కళ్యాణ్ కుమార్ ముదిరాజ్, వంశీ, బాలేష్, బిట్టు, అజిత్ లు అహర్నిశలు కష్టపడి ఈ విజయానికి కారణం అయ్యారని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు...



**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మండలంలో జరిగిన రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. పోలీసుల బందోబస్తు మధ్య జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఏడు చోట్ల, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఐదు చోట్ల, బిజెపి బలపరిచిన అభ్యర్థులు రెండు చోట్ల విజయం సాదించారు. మండలంలో మొత్తం 16 పంచాయతీలు ఉండగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు జమ్మా తాండా బన్సీనాయక్, కిషన్ తాండా చావ్లా రాణి, జాన్సీలింగాపూర్ మానెగల్ల రామకిష్టయ్య, పర్వతాపూర్ తార్యానాయక్, ప్రగతి ధర్మారం బండారి శ్రీనివాస్‌గౌడ్ (కాంగ్రెస్ రెబల్), కోనాపూర్ వెంకటరాంరెడ్డి, తొనిగండ్ల మల్లన్నగారి శివకుమారి నాగులు గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సుతారిపల్లి మద్దురి సునీల్, ఆర్.వెంకటాపూర్ వెంకుగారి ఉమా సంజీవరెడ్డి, కాట్రియాల కొత్త స్రవంతి రాజేందర్, శివ్వాయిపల్లి పెండెల మమత రవీందర్, దామరచెరువు దుంపల గీతాంజలి దానియల్, బీజేపీ అభ్యర్థులు దంతెపల్లి మస్కూరి బాల్‌రాజు, లక్ష్మాపూర్ గొల్లపల్లి నవీన్‌గౌడ్, రాయిలాపూర్ గట్టు సుశీల (స్వతంత్ర) అభ్యర్థులు గెలుపొందారు. అక్కన్నపేట ఫలితం రావాల్సి ఉంది. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. వికలాంగులు వీల్‌చైర్ సహాయంతో పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు కోనాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. పద్మాదేవేందర్‌రెడ్డి స్వగ్రామం కోనాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాదించారు.

# అవ్వ నేను తీసుకెళ్తా..నువ్వు ఓటు వేయు



**ప్రజాపక్షం/మెదక్:** అవ్వ నిన్ను పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్తా..నువ్వు ఓటు వేయు అంటూ కానిస్టేబుల్ ఓ వృద్ధురాలి చేసిన సహాయం అందరిని ఆకట్టుకుంది. ఆదివారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మెదక్ జిల్లాలోని చేగుంట మండలం రాంపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రానికి ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలికి కానిస్టేబుల్ నాగరాజు వీల్‌చైర్‌పై సహాయం చేస్తూ ఆమెను పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేలా చేశాడు. కానిస్టేబుల్ చేసిన సహాయానికి స్థానికులతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది ప్రశంసించారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని మల్లన్న పేట లో కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి ( దొంగ మల్లన్న ) ఉత్సవాలలో భాగంగా,ఆదివారం మల్లికార్జున స్వామిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు నాగేందర్ శర్మ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా అర్చకులు మాజీ మంత్రి ఈశ్వర్ ను శాలువతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు . జాతర సందర్భంగా సుమారుగా 36వేల మంది భక్తులు వచ్చి బోనాలు తీసి ,పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు .అనంతరం స్వామివారిని దర్శించుకొని పిల్ల పాపలతో పాటు మమ్మల్ని చల్లంగా చూడాలని మొక్కుకున్నారు.వివిధ సేవ టికెట్ల ద్వారా 1 లక్ష 27 ,వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ముద్దం విక్రం గౌడ్ ,ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య తెలిపారు .జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామ్ నరసింహారెడ్డి పర్యవేక్షించారు .గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి ,పోలీస్ సిబ్బంది,పంచాయతీరాజ్ శాఖ ,వైద్య సిబ్బంది , అగ్నిమాపక సిబ్బంది ,దేవాదాయ శాఖ సిబ్బంది పెడివెల్లి నర్సయ్య,రాజేందర్ , గంగాధర్ ,రవీందర్ భక్తులకు ఇబ్బంది కలగకుండా సేవలు అందించారు.

## ఘనంగా కాంగ్రెస్ మైనారిటీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :** కాంగ్రెస్ మైనారిటీ శాఖ ముత్తారం మండల అధ్యక్షుడు వాజీద్ పాషా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో ఆయన జన్మదిన వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా వాజీద్ పాషా కేక్ కట్ చేసి స్వీట్లను పంచారు. మంత్రి శ్రీధర్‌బాబు ఈ సందర్భంగా వాజీద్ పాషాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, యూత్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, నూతన సర్పంచ్‌లున్నారు.

## ఆర్యవైశ్య మండలాధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం

**ప్రజాపక్షం/మల్లాపురం :** ఇటీవలే మల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సోమ అశ్విన్ కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా శశిధర్ కోశాధికారిగా నూనె పెద్ద శ్రీనివాస్ తోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రామ్ కిషన్ లక్ష్మీ నారాయణ నూనె ఆంజనేయులు, నరేష్ ,వెంకటరమణ,చంద్రశేఖర్, గాదె మనోహర్ ,ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉన్నారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని 19 గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. మండలం లో 40307 ఓటర్లకు గాను31060 ఓట్లు పోల య్యాయి.ఇందులో 13490 మంది పురుషులు,17570 మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలం లో 77.06 శాతం పోలింగ్ నమోదైంది. చలిని తట్టుకొని ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం లోని పలు పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జార్వర్ రమేష్, స్థానిక సంస్థా ల కలెక్టర్ రాజ గౌడ్‌లు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎటువంటి ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా మల్యాల సిఐ రవి, ఎస్సై నరేష్ కుమార్ ప్రత్యేక పర్య వేక్షణ చేశారు. ఫలితాలు వెలువడిన గ్రామాలలోని గెలిచిన సర్పంచులుముత్యంపేట: దారం ఆదిరెడ్డిగుడిపేట: ఇట్టిరెడ్డి శ్వేత సర్వ పూర్: జంగిలి హన్మంతుగొర్రె గొండం: సుంకే అంజలి రామన్న పేట : వకుళ భరణం మౌర్య లు సర్పంచ్ లు గా ఎన్నికయ్యారు.మిగతా గ్రామాల లో కౌంటింగ్ కొనసాగుతుంది.

## ఆశతో కాదు ఆశయంతో వస్తున్నా అవకాశం ఇవ్వండి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఆశ తొ కాదు ఆశయంతో వస్తున్న అవకాశం ఇవ్వండి అని సర్పంచ్ అభ్యర్థిని మాతంగి రజిత రాజమల్లు హామీ పత్రం ఓటర్లకు వ్రాసి ఇస్తూ రిమోట్ గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటా ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ని మాతంగి రజిత రాజమల్లు మాట్లాడుతూ, సర్పంచ్ గా తనకు అవకాశం కల్పిస్తే సుల్తానాబాద్ మండలంలో కాట్నపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, మండలంలో మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దు తానని ఆమె స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో సర్పంచిగాగెలిచిన వెంటనే ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. 17వ తేదీ బుధ వారం జరిగే పంచాయతీ ఎన్నికల్లో రిమోట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని సర్పంచి అభ్యర్థినీ మాతంగి రజిత రాజమల్లు గ్రామ ప్రజలను అభ్యర్థించారు.

## గెలుపు దిశగా సాయికిరణ్ ప్రచారం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** అల్లిపూర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందడమే లక్ష్యంగా గ్రామంలో ప్రచారంలో దూసుకుపోతున్నారు కోదాటి సాయికిరణ్. సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కోదాటి సాయికిరణ్ స్థానిక యువత మహిళలతో కలిసి గ్రామంలో గెలుపు దిశగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అల్లిపూర్ గ్రామంలో వాడ వాడనా కలియ తిరుగుతూ ప్రతి గడపగడపకు వెళుతూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వినూత్నంగా ఓటు అభ్యర్థిస్తున్నారు. గొర్ల కాపరులను, వ్యవసాయ కూలీలను, పంట పొలాల వద్దకు సైతం వెళ్లి తనని గెలిపించాలని సాయికిరణ్ విన్నవించాడు. పదవి పలుకుబడితో సంబంధం లేకుండా అల్లిపూర్ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సాయికిరణ్ వారి సమస్యలను పరిష్కరించాడు. స్థానిక ఎన్నికల్లో భాగంగా అల్లిపూర్ గ్రామంలో రిజర్వేషన్ అనుకూలించి ప్రస్తుతం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచాడు. ప్రజలు తనకు అవకాశం కల్పించి సర్పంచిగా గెలిపించిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో రానున్న రెండు మూడు సంవత్సరాల కాలంలోనే జిల్లాలోనే నెంబర్ వన్ గ్రామపంచాయతీగా అల్లిపూర్ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని అల్లిపూర్ గ్రామ ప్రజలకు సాయికిరణ్ హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో సాయి కిరణ్ తో పాటు, గ్రామంలోని మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** గ్రామ సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సయ్యద్ అన్వర్ అన్నారు. ఆదివారం రోజున కమాన్ పూర్ మండల కేంద్రంలోని కెఎన్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన 6 గురు సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్‌లు గెలవగా శాల్వాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని శాసనసభ్యులు, ఐటీ పరిశ్రమ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో కమాన్ పూర్ మండలంలో ఆరు సర్పంచ్ స్థానాలు గెలవడం చాలా ఆనందంగా ఉందని,సర్పంచులు గ్రామములో వీధిలైట్లు, శానిటేషన్, గ్రామస్తులకు త్రాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి అన్నారు. గెలిచిన కాంగ్రెస్ సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సర్పంచుల గెలుపు వెనుక పార్టీ నాయకులు కార్యకర్తల సమిష్టి కృషి మరువలేనిదనీఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను సర్పంచులు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకుపోవాలి అన్నారు. సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామస్తుల మన్నన లను పొందాలి అన్నారు. సేవాగుణంతో పని చేసే వారికి ప్రజల గుర్తింపు ఉంటుంది అన్నారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరు నా కుటుంబ సభ్యులేనని, గ్రామ పాలనలో మీసేవ వెలకట్టలేనిదని, మీతో పాటు నేను గ్రామాల ప్రగతి లక్ష్యంగా నిరంతరం పని చేస్తానని అన్నారు. నాకు పదవి ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉంటాను అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎనుగంటి భాస్కరరావు, కోలేటి మారుతి, వైనాల రాజు, మల్యాల రామచందర్ గౌడ్, పిని రెడ్డి కిషన్ రెడ్డి, అంబీర్ శ్రీనివాస్, గడప కృష్ణమూర్తి, రామారావు, పిల్లి శేఖర్, దాసరి గట్టయ్య, మహమ్మద్ య క్బాల్, శంకర్ గౌడ్, సాగి శ్రీనివాసరావు, కమ్మ గోని మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుంత తవ్వి మర్చిపోయారు

ప్రజాపక్షం/రామగిరి : రామగిరి మండలం రత్నపూర్ గ్రామ పంచాయతీ పరిధి రాంనగర్ లో మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ వేసి మెన్ రోడ్ పక్కన గేట్ వాల్ కోసం మిషన్ భగీరథ అధికారులు గుంత తవ్వి పూడ్చకుండా వదిలేసారు గుంత తవ్వి నెల రోజులు అవుతున్న తవ్విన గుంతను అధికారులు మర్చిపోయారు రోడ్డు పక్కన గుంత ఉండడంతో ప్రతిరోజు ప్రయాణించే ప్రయాణికులు పాదాచారాలు భయభ్రాంతులకు గురవుతున్నారూ ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు ఈ గుంతను పూడ్చండి.

## ఆశతో కాదు ఆశయంతో వస్తున్న అవకాశం ఇవ్వండి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఆశ తొ కాదు ఆశయం తో వస్తున్న అవకాశం ఇవ్వండి అని సర్పంచ్ అభ్యర్థిని మాతంగి రజిత రాజమల్లు హామీ పత్రం ఓటర్లకు వ్రాసి ఇస్తూ రిమోట్ గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటా ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ని మాతంగి రజిత రాజమల్లు మాట్లాడుతూ, సర్పంచ్ గా తనకు అవకాశం కల్పిస్తే సుల్తానాబాద్ మండలంలో కాట్నపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, మండలంలో మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దు తానని ఆమె స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో సర్పంచిగాగెలిచిన వెంటనే ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. 17వ తేదీ బుధ వారం జరిగే పంచాయతీ ఎన్నికల్లో రిమోట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని సర్పంచి అభ్యర్థినీ మాతంగి రజిత రాజమల్లు గ్రామ ప్రజలను అభ్యర్థించారు.

## ప్రజలందరి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తాం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రజలందరి సహకారంతోనే గ్రామాలను అభివృద్ధి చేస్తామని నూతనంగా ఎన్నికైన మల్లాపూర్ రాఘవపేట సర్పంచులు చిట్యాల లక్ష్మ ణ్ తోట శ్రీనివాస్ లు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన చిట్యాల లక్ష్మ ణ్, రాఘవపేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తోట శ్రీనివాస్ లను బిఆర్ఎస్ నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు డీలర్ మల్లయ్య, రామ్ రెడ్డి, శరత్, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగస్వామి, రాకేష్ ,రాజేశ్వర్,రాజు,లక్పతి, భూమారెడ్డి,తదితరులు ఉన్నారు.

## మంచిర్యాల నుంచి గోదావరి దాటిన పులి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోకి పెద్దపులి ప్రవేశించింది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ బొగ్గు గని ప్రాంతాల్లో ఇటీవల సంచరించిన పులి సమీప గోదావరినది దాటి రామగుండం మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో మూసివేసిన సింగరేణి ఒసిపి4 ప్రాజెక్టు ప్రదేశంలోకి వచ్చినట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. లింగాపూర్ గ్రామ శివారు గోదావరినది ఇసుకపై పులి అడుగు జాడలను ఆదివారం స్థానికులు చూసి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు నదిలో అడుగులను గుర్తించి అవి పులివేనని నిర్ధారించారు. లింగాపూర్, మేడిపల్లి తదితర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. రాత్రిపూట ఒంటరిగా ఏవరూ బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అటవీశాఖ అధికారి సిహెచ్.శివయ్య మాట్లాడుతూ, తడోబా అటవీ ప్రాంతం నుంచి ఈ పెద్దపల్లి శ్రీరాంపూర్ బొగ్గు గని ప్రాంతంలోకి వచ్చినట్లు మంచిర్యాల జిల్లా అటవీశాఖ అధికారులు తమకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. గత వారం రోజులుగా శ్రీరాంపూర్ ఏరియా వద్ద పెద్దపులి అడుగుజాడలను అక్కడి ఫారెస్టు ట్రాకింగ్ అధికారులు గమనిస్తూ తమను ముందుజాగ్రత్త హెచ్చరికలు చేసినట్లు తెలిపారు. మొత్తం 650 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న మేడిపల్లి ఒసిపి4 ప్రాజెక్టు అటవీ ప్రాంతంలోకి పెద్దపులి ప్రవేశించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ పులి కూడ తిరిగి వెనక్కి వెళ్లిపోతుందని తాము భావిస్తున్నట్లు తెలిపారు. అప్పటివరకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.